# నాన్న పెట్టిన పెట్టుబడి

★

రావూరు భరద్వాజ

మన మేదో అనుకుంటాం. యింకేదో జరుగుతుంది. అలాజరిగినందుకు కొంతకాలంపాటు మనస్సు మహా క్షోభపడిపోతుంది. క్రమంగా కాలపురుషుడు మనసు నిండా పొరలు కప్పేస్తాడు. క్రమేణా సంక్షోభం చల్లారిపోయి ఒకనాటి అదో జ్ఞాపకం క్రింద మాత్రమే మిగిలిపోతుంది.

అయితే, అన్ని జ్ఞాపకాలూ ఒకలా వుండవు. కొన్ని స్మృతులు హృదయాన్ని భీతావహం చేస్తే, మరికొన్ని ఆనందంతో ముంచెత్తుతాయి. ఇంకొన్ని విషాద ధూమాలను రేకొ్డతాయి.

అనసూయ నా కిప్పుడో జ్ఞాపకం క్రింద వుంది. ఈ జ్ఞాపకం నాకు భీతినీ, ఆనందాన్నీ, విషాదాన్నీ కూడా కలిగిస్తోంది. అయితే, గియితే, అనుకున్న ప్రకారం అన్నీ జరిగితే, అనసూయ నా భార్య కావలసింది. భాస్కరం నా బావమరది కావలసింది. కానీ అలా కాలేదు మరి.

ఇన్ని సంవత్సరాల తరువాత ఆలోచిస్తోంటే 'ప్రేమ' అన్నదానికి ఏమీ అర్థం కనుపించలేదు. నావుట్టుకు నాకే రకరకాలఅర్థాలు స్ఫురించాయి. అప్పటి కప్పుడు అవన్నీ నిజమనే అనిపించాయి. కానీ కావేమో అనుకుంటాను. ఓ రకమయిన దుర్బలోద్రేకాన్ని మనం ప్రేమ అంటున్నామను కుంటాను. విపరీతమయిన సన్నిహితత్వం వల్ల ఏర్పడిన స్థితిని ప్రేమక్రింద భావిస్తున్నామో ననుకొంటాను. ఎందుకంటున్నానంటే, నాభార్యను ప్రేమించటంలేదని, నేను కాదు, సరికదా—మరెవ్వరూ అనరు. ఆవిడక్కూడా నేను ప్రేమించిన మనిషినే. మా దాంపత్యం సగటువారి దాంపత్యం కన్నా, ఓ మెట్టు పై చిల్లరేనని నా ఉద్దేశ్యం.

అనసూయను గురించి ఆలోచించటం మాని, భాగ్యలక్ష్మితో సరిపెట్టుకుంది మనస్సు. ఆవిడకు కష్టం కలిగితే విలవిలలాడిపోయింది. ఆవిడ నవ్వితే నవ్వింది. ముఖం ముడిస్తే గిజగిజ లాడింది. మరి భేదమెక్కడ?

నిజానికి అనసూయతోనే పెండ్లి జరుగడానికి శేషాద్రిగారి ఆదర్శాలు అడ్డువచ్చాయి, ఓ ఆదర్శం కోసం మా పెండ్లిని బలిపెట్టవలసి వచ్చింది. ఈ పెళ్లి జరుగనందుకు మనస్ఫూర్తిగా విచారించినవాణ్ణి నే నొక్కణ్ణే. అనసూయ సంగతి ఖచ్చితంగా చెప్పలేను.

శేషాద్రిగారు దాటిపొయ్యాకగానీ ఆ కుటుంబం గతిబయటపడలేదు. దిక్కుమాలిన ఆదర్శాల కోసం ఆయన సంపాదనంతా తగలేశాడు. హరిజన సేవలన్నాడు, వర్ణాంతర వివాహాలన్నాడు. సహపంక్తి భోజనాలన్నాడు, చేతి పరిశ్రమలన్నాడు, వీటికోసం జీతం డబ్బులు మంచినీళ్ల వతుగా ఖర్చు చేశాడు. అవి చాలనప్పుడు చందా లెత్తాడు. అవీ చాలనప్పుడు, నగా నట్రా అమ్మేశాడు.

ఆయనకు మాత్రం ఈ పనుల్లో బ్రహ్మాండమయిన విశ్వాసం ఉండేది. తనేదో లోకాన్ని ఉద్ధరిస్తున్నట్లే ఆయన మాట్లాడేవాడు. చిత్రమేమిటంటే, ఆయన కుటుంబంలో దీనికి వ్యతిరేకు లెవ్వరూ లేకపోవటం. కూతురు పుట్టనానికి కూతురు 'మనదేశం బాగుపడాలంటే వర్ణాంతర వివాహాలు తప్ప మరోమార్గం లేద'ని కుండబద్దలుకొట్టినట్లుచెప్పేసేది. అఖరికి ముసలమ్మ కూడా యింటిపనంతా తీరిన తరువాత తకిలీ తిప్పటమో, నవారు నెయ్యటమో, ఈత చాప అల్లటమో, చేస్తూ కూర్చునేది. భాస్కరం సంగతి సరేసరి.

నా కింకో అనుమానం కూడా అప్పుడప్పుడూ కలిగేది. నిజంగా అనసూయ నన్ను ప్రేమిస్తున్నదా అని. లేక నేనే అలా అనుకుంటున్నానా అని. ఎందుకంటే నాతో ఉన్నంత చనువుగా ఇతర కుర్రాళ్లతోకూడా అవిడ వుండేది. వరి వాళ్లతో సినిమాలకూ, పార్కులకూ, వెళ్లేదో, లేదో నాకు తెలీదు. వాళ్లు ముట్టుకుంటే వూరుకొనేదో లేదో అంతకన్నా తెలీదు. వర్ణాంతర వివాహాలపట్ల అంత ఆసక్తి ఉన్న మనిషి, అదిమినహా లోకోద్ధరణకు మరో చిట్కా లేదనేమనిషి, నన్ను ప్రేమిస్తున్నదంటే ఎలా నమ్మడం?

ఏమైతేనేంగానీ శేషాద్రిగారి తరువాత ఆ లోకోద్ధరణ కార్యకలాపాలు మాత్రం ఆగిపోయాయి. శేషాద్రిగారు ఖర్చుచేసే మనిషి అయినప్పటి, ఏదోవిధంగా డబ్బుపిండుకొచ్చిపడేస్తుండేవాడు. ఉద్ధరింపుకార్యక్రమంసజావుగాసాగిపోతావుండేది ఆయన పోయాడు. ఖర్చులు యథాప్రకారం న్నాయి. గానీ, రాబడి మాత్రం ఆగిపోయింది. ఈ ఉద్ధరింపును మామూలుగాకొనసాగించాలనీ భాస్కరం పెనుగులాడుతున్నప్పుడే అతన్ని నేను హెచ్చరించాను.

"ఇప్పటికి నువ్వనేదేమిటోయ్" అన్నాడు భాస్కరం చాలా విసుగ్గా.

"ఈ దిక్కుమాలిన గొడవలు కట్టిపెట్టి, కాస్త ప్రయోజనముండే పనేమిటో చూడమంటాను. ముసలాయన, తనమానాన తను దాటిపోయాడు. నువ్వేమన్నా అనుకున్నావరేగానీ భాస్కరం, ఓనిజం చెప్పకతప్పటంలేదు. ఈపంపిణీ మీద నువ్వు వెయ్యేళ్ళు ఎముకలు విరుచుకో. లాభ ముండదని స్టాంపుమీద రాసిస్తా—ఏరా?" అన్నాను.

"నా ఉద్యమంతో సానుభూతి లేనివాడి సంభాషణలను నేను వినలేను!" అన్నాడు భాస్కరం!

"నీ కర్మ!" అన్నాను చిరాకెత్తిపోయి కానీ నాయనా నీఉద్యమంతోనాకుసానుభూతి లేదనకు. కాని దాన్నినడపాల్సిన మార్గం ఇదికాదంటాను. రోగం తెలుసుకున్నావుగానీ, మందుమాత్రం సరైనది వాడటంలేదు. నా బాధల్లా అదే!"

"ఏం చెయ్యాలంటావోయ్?" అన్నాడు భాస్కరం నవ్వుతూ.

"హరిజనుల్ని ఉద్ధరించడమంటె వాళ్ళను పూసుకు తిరగడంకాదు. నువ్వంటుకొంటే వాళ్ళకు బంగారం ఒళ్ళో పడదు. వాళ్ళకు తిండి లేదు. ఇళ్ళులేవు. చదువులేదు. ముందావనివాడు వాళ్ళ ఆర్థికపరిస్థితి బాగుపడిన్నాడు, మనలాంటి వారి సహాయం ఎంతమాత్రం అవసరంలేకుండానే వాళ్ళంతట వాళ్ళు ఉద్ధరింప బడతారు. దేవుడమేలు చేస్తే మన్నీ ఉద్ధరిస్తారు. కడుపులో భగభగలాడిపోతున్న ఓ హరిజనుణ్ణి నువ్వంటుకుంటె ఆకలి తీరుతుందని నేననుకోను. నువ్వూ అనుకోకు."

"ఎప్పుడూ తప్పు పురుగువోయ్!" అన్నాడు భాస్కరం మరింతనవ్వుతూ.

"అనసూయ, ఇంతపోరుకు లాడుతున్నావట్టు మరి పదివర్ణాంతర వివాహాలన్నా మీనాన్నచేయించలేకపోయినాడుగదా ఎందువల్లనంటావ్? నన్నడిగితే,—"

"అడగందే!" అన్నాడు భాస్కరం'

"పోనీ నువ్వు చెప్పరాదూ?" అన్నాను.

మాటలమాత్రాలలోనే మనం కలవలేకపోయి నప్పుడు వాదించడం అనవసరం. నా నమ్మకాలు నా కున్నాయి. అవేఫలిస్తాయనుకుంటున్నాను. కాదని నువ్వంటున్నావు. నీమాట నమ్మటంకన్నా చేసిచూసి ఫలితాలు తేల్చుకోవడం మంచిది." అన్నాడు భాస్కరం. చివరికి అన్నంతపనీ చేశాడు. అయినా ఎక్కువ కాలం సాగలేదు. ఉద్ధరింపును వదిలేసి ఉద్యోగంకోసం తిరిగాడు. ఇదివరకువారి ఇంటి చుట్టూ ఈగలుముసిరినట్టుముసిరిన సంఘసేవకులు... అయిపూ ఆనవాలూ లేకుండా పోయింది. నాకళ్లెదుటనే భాస్కరం నానాగడ్డీ కరిచాడు. అనసూయ చిరిగిన కోకలతో తిరగడం నేను చూశానుఅదే... ఉడపాసాయ ఎడ్డానేను మాత్రం ఎంతకని చెయ్యగలను? ... జంజాటం ఏర్పాటయింది ... బారలకూ వెళ్ళబోర్లపడటం సుతరామూ నాకిష్టంలేదు.

(2)

ఆ ఎట్టుపెట్టు అయిదేళ్లదాకా వాళ్లసంగతి నాకేమీ తెలియలేదు. ఎప్పుడన్నా అనసూయ జ్ఞాపకం వచ్చేది. వచ్చినప్పుడు మాత్రం, మనస్సంతా మబ్బుకమ్మినట్లయిపోయేది. ఈపాటికి అనసూయకింతదాకాగూడా అవసరంలేదు—భాస్కరానికి సంసారం అంటే ఉంటుందనీ, ఎక్కడో ఓ ఉద్యోగం చేసుకుంటూ ఉంటాడనీ, అనసూయ ఎవణ్నో పెళ్లాడి పిల్లలను కంటూ ఉంటుందనీ,అనుకొంటుండేవాణ్ని.

భాస్కరాన్ని చూడకపోయినట్లయితే, నా అనుకోవడంలో మార్పంటూ ఉండేదేకాదు. అతన్ని ఒట్టి చూట్టంకాదు— అతనే నన్ను చూశాడు. నవ్వుతూ భుజాలమీద చేయివేస్తే క్షణకాలం దిమ్మరపోయాను. పేరు చెప్పిందాకా భాస్కరాన్ని నేనుగుర్తించనేలేదు.

"ఏంచేస్తున్నావోయ్?" అన్నాడు భాస్కరం!

ఏంచేస్తున్నదీ చెప్పాను.

నేనెంత కాదన్నా వినిపించుకోకుండా ఇంటికి పట్టుకెళ్లాడు. దోవపొడుగునా అతనేదో చెబుతూనే ఉన్నాడు గానీ, ఒక్కటీ నాకు వినిపించలేదు. నాఆలోచనంతా భాస్కరానికి పట్టిన నడమంత్రపు సిరినిగురించే! దిక్కుదివాణం లేకుండా అర్ధరాత్రప్పుడు మకాం ఎత్తేసిన భాస్కరం హైదరాబాద్ ఎపుడొచ్చాడు? ఇంత డబ్బెలా సంపాదించాడు? అధమం పాతిక వేలుచేసే ఈ కారు నెలా కొన్నాడు? వీటికి జవాబులు చెప్పుకోలేక పోయాను—

నన్నుచూడంగానే, అనసూయ విశాలంగా నవ్వి,'కూచోండి',అన్నది. మనిషినిలువునా బంగారంతో మునిగి తేలుతూ ఉంది. నౌకర్లు కాఫీ తెచ్చి పెట్టారు. భాస్కరం రేడియోగ్రాం స్విచ్ ఆన్‌చేసి అలిసి పోయినట్టుగా సోఫాలో కూలిపోయాడు.

సాయంత్రం ఇద్దరం బజారాహిల్స్ దగ్గర కెళ్లాం. ఈలోగా భాస్కరం నన్నేకమందికి పరిచయం చేశాడు. ఆశ్చర్యమేమిటంటే, చచ్చే ఆరాకుపతో వాళ్లంతా నాకు దణ్ణాలు పెట్టటం భాస్కరం కారు చూస్తూ, చేస్తున్న పనులు మానేసి చేతులు కట్టుకుని నిలబడ్డవాళ్లున్నారు. వాళ్ల ధోరణి చూస్తుంటే, భాస్కరం కన్నా మించిన దేవుడు లేకనే నమ్ముతున్నట్టుగా ఉంది.

ఏమిటోయ్ ఇదంతా?" అన్నాను ఇక ఉండబట్టలేక.

భాస్కరం, చూపుడు వేలుకు బొటనవేలు ఆనించి పైకి మీటాడు నవ్వుతూ.

"అర్థంచేసుకో. అదే నాకు తెలియకుండా ఉంది' అన్నాను.

"మరేం లేదు. వ్యాపారం" అన్నాడు భాస్కరం నిర్లక్ష్యంగా నవ్వుతూ.

"మరి రెండు రోజుల్నుంచీ నాతోనే ఉంటివిగదా, ఇహ నువ్వు వ్యాపారం చేసే దెప్పుడూ?"

"ఇదంతా వ్యాపారమే! అయితే అసలు వ్యాపారానికీ భేదం ఉంది. నువ్వను కొంటున్న వ్యాపారంలో నష్టం రావచ్చు.కానీ దీంట్లో నష్టానికి తావేలేదు. నాకు రావలసిందేదో ముందేపుచ్చుకొంటాను. చేస్తానన్న పనేదో చేస్తాను. అలాచెయ్యలేనప్పుడు అడ్వాన్సును తిరిగి ఇచ్చేస్తాను. అందుకే హైదరాబాద్ మార్కెట్లో నాకున్న బిజనెస్ ఇంకెవరికీ లేదు.."

ఈపంపిణీలో భాస్కరం చెప్పుకు పోయాడు. వాడు చెబుతున్న మాటలు వింటుంటే—ఒక్కోసారి కోస్తున్నాడేమిటా అనిపించేది. కానీ కొందరు మహామహులు స్వదస్తూరితో రాసిన ఉత్తరాలు చూశాక నాకుండు కున్నటువంటి అనుమానాలన్నీ రహితమయ్యాయి. రాజకీయ,వాణిజ్య వర్గాల్లో అతనికున్న పలుకుబడి అపారమయినదన్న సంగతి తెలిశాక నా నోటమాట రాలేదు.

"ఇందులో ఆశ్చర్యపోవలసిందేమీలేదు.ఉన్న వాతావరణాన్ని మనక్కావలసినవిధంగా వాడుకోవటం! అన్నదే ప్రధానసూత్రం. ఈ సూత్రాన్ని నేను అక్షరాలా పాటించాను. బ్రహ్మాండంగా సక్సెసయ్యాను. ఇది న్యాయమా? కాదా? అన్న ప్రశ్నకు తావులేదు. అయినా కాక పోయినా, ఈ విధానం ఇప్పుడు అమలులో ఉన్నది. నేను కాకపోతే ఇంకో ఫుల్లాయ్ ఈ పని చేస్తాడు.అయినప్పుడు నేనె ఎందుకు చెయ్యకూడదు?" అన్నాడు భాస్కరం!

"నాకు పార్టీలతో గాని, మతాలతోగానీ సంబంధంలేదు. అందరికీ నేను కావాలి. నాకూ అందరూ కావాలి. ఇంకోరిఅభిప్రాయాలతో నాకుపేచీలేదు ఎవెలాంటివైనా నేనామోదిస్తాను. నాక్కావలసింది నీపర్సుగానీ, నీఅభిప్రాయాలుకానప్పుడు, వాటితో ఘర్షణపడటం తెలివితక్కువ. అందుకే నేనంటే అంతా పడిఛస్తారు."

"తప్పకుండా పడిఛస్తారు" అన్నాను."

అర్థంగానీ భాస్కరం! అసలిదంతా......"

నామాటపూర్తికాకముందే భాస్కరం అందుకున్నాడు.

"చాలామంది వ్యాపారస్తులు డబ్బునుపెట్టుబడిపెట్టి వ్యాపారం చేస్తారు. నేను ఆదర్శాన్ని పెట్టుబడిపెట్టాను. మానాన్న గారి ఆదర్శ జీవితం, నాకు తరగని పెట్టుబడి కింద ఉంది. ఆయన పేరును నేను డబ్బుకింద మారుస్తున్నా నన్న మాట! అయితే ఈ చెలామణీ అనుకొన్నంత సులభం కాదు. ఈ మాత్రం పెట్టుబడి ఉన్న వాళ్ళుబోలెడు మంది ఉన్నారు. వాళ్ళందరూ డబ్బుచేసుకోగలిగారా? లేదే! అనసూయ సహాయమే లేకపోతే, ఆదర్శాల్ని ఇంతసులభంగా డబ్బు చేసుకోవడంనాకూ సాధ్యపడేది కాదు. నిజం చెప్పాలంటె ఈ క్రెడిట్ అనసూయకు దక్కాలి." అన్నాడు భాస్కరం. అనసూయసంగతి ఎందుకెత్తానంటే, దానిసహకారం లేకపోయినట్లయితే నా విలువ దమ్మిడీ పెరిగేదికాదు—లోకం సంగతి తెలిసినవాడివికాదుగదా నువ్వైనా?"

అనసూయకింకా పెళ్ళికాలేదు. చేసుకోవాలన్న ఆలోచనగూడా లేదట. అంతగా అవసరమనిపిస్తే అప్పుడే చేసుకోవచ్చు. దేశం గడ్డు పోలేదు గదా!' అన్నది అనసూయ.

అన్నగారు తెచ్చేకేసుల్ని సంతృప్తికరంగా పరిష్కరించడానికే ఆవిడకు పెళ్ళిమీద ధ్యాసలేకుండా ఉన్నదని తెలిసింది. ఆమెకిప్పుడు మామూలు జనం పనిపించడం లేదు.రెండుమూడు అఖిలభారతసంస్థలతోనూ, అరడజను రాష్ట్రీయ సంస్థలతోనూ అనసూయకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఇప్పటికీ ఆమె ఉద్ధరింపు కార్యకలాపాలు పడలేదు. గానీ, వార్తాపత్రికలు మాత్రంవారాలు ఆమెకోసం హాహా హాహాలురావడం చూశాను. ఆమెతో గంటలకు గంటలు సంప్రదించడం చూశాను. సగటు మనిషికి దర్శనం కూడా ఇవ్వలేని వారు,అనసూయతోపూసుకు తిరగటం, ఆమె మాట ప్రకారం చేయడం చూశాను. అనసూయ తలుచుకొంటే చెయ్యలేనిదంటూ ఏదీ లేదని నా కర్థమయిపోయింది.

ఈ నిర్ణయానికొచ్చాకనాక దుఃఖంలో మునిగినట్లయింది. ఇంతకాలం నాకూ అనసూయకూ మధ్య ఉన్న సంబంధాలు పుటుక్కున తెగిపోయి,తెరలు జారినట్లయింది. ఆ భావంవచ్చాక క్షణం ఉండలేక పోయాను. భాస్కరమూ, అనసూయా, ఎంత బలవంతం చేసినా ఉండకుండా బండెక్కాను.దోవపొడుగునా నాకొక్కటే ఆలోచన, వాళ్ళనుచూసి అసూయగానీ పడుతున్నానా అని?

★

---

# కరువు-కారణం

ఇద్దరు స్నేహితులు చాలా రోజులకి కలుసుకొన్నారు. అందులో ఒకడు సన్నగా పీలగా ఉన్నాడు. మరొకడు లావుగా పెద్ద బానంత కడుపుతో ఉన్నాడు చిన్న గున్న ఏనుగులా.

లావాంటి వ్యక్తి పెద్దగా నవ్వుతూ— "ఏమిటోయ్! మరీ అంత ఇదిగా ఉన్నావు. దేశానికి కరువు వచ్చినట్టు."—అన్నాడు హేళనగా.

తక్కువమని జవాబిచ్చాడు సన్నటి వ్యక్తి. "ఆ. అదే. నిన్ను చూసేక తెల్సింది కరువుకి కారణం."

* * *

ఒక వ్యక్తి తన కారుని రిపేరు చేయించడానికి షెడ్డుకి తీసుకు వెళ్లాడు. మెకానిక్ అంతా పరీక్షచేసి బ్రేకులు మాత్రం బాగుచేయాలన్నాడు.

"ఎంతవుతుంది" అన్నాడా వ్యక్తి.

"ఇవాళయితే పాతిక రూపాయిలు రేపయితే ఏబదువందలో ఇంకా ఎక్కువ అవుతుంది." అన్నాడు మెకానిక్.

"అదేం"ఆశ్చర్యపోయాడు కారు యజమాని. "రేపటికి—ఫ్రంట్ బంపర్; హెడ్‌లైట్, ట్రెయిల్; కార్బ్యురేటర్... ఇంకా చాలా రిపేర్లు వస్తాయి."